ప్రజాశక్తి
మంగళవారం 4 ఫిబ్రవరి 2025 5
శ్రీ సత్యసాయి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా వి.రాంభూపాల్

రాష్ట్ర కమిటీ సభ్యులుగా సావిత్రి, ఓ.నల్లప్ప

వి.రాంభూపాల్

ప్రజాశక్తి-అనంతపురం

సిపిఎం రాష్ట్ర మహాసభలో అనంతపురం జిల్లా నుంచి ముగ్గురు రాష్ట్ర కమిటీకి ఎన్నికయ్యారు. ఇందులో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యునిగా వి.రాంభూపాల్ ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆయన రాష్ట్ర కార్యదర్శి వర్గంలో ఉండగా మరోసారి ఎన్నిక అయ్యారు. ఈయనతో పాటు అనంతపురం జిల్లా సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులుగా ఉన్న వి.సావిత్రి, జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్పలు రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

పెద్దారెడ్డిని గృహ నిర్బంధం చేస్తున్న పోలీసులు

ప్రభాకర్‌రెడ్డి ఇంటి వద్ద పోలీసుల పహారా..

తాడిపత్రిలో టెన్షన్..!

◆ పెద్దారెడ్డి వస్తారన్న నేపథ్యంలో హైఅలర్ట్

◆ తిమ్మంపల్లిలో మాజీ ఎమ్మెల్యే గృహ నిర్బంధం

◆ తాడిపత్రిలో పోలీసు బలగాల మోహరింపు

ప్రజాశక్తి-తాడిపత్రి, యల్లనూరు

తాడిపత్రిలో మరోసారి టెన్షన్ వాతావరణం నెలకొంది. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి వస్తానంటూ చేసిన ప్రకటనతో రాజకీయ అలజడి రేగింది. సార్వత్రిక ఎన్నికల అనంతరం శాంతిభద్రతల దృష్ట్యా పెద్దారెడ్డిని తాడిపత్రికి వెళ్లేందుకు పోలీసులు అనుమతించలేదు. ఈ విషయంపై ఆయన కోర్టును ఆశ్రయించి తాడిపత్రికి వెళ్లేలా అనుమతులు తెచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం నాడు తాను తాడిపత్రికి వెళ్తానంటూ పెద్దారెడ్డి రెండు రోజుల క్రితం ప్రకటించారు. అందులో భాగంగా సోమవారం ఉదయం తన నివాసం నుంచి తాడిపత్రికి బయల్దేరాడు. అప్పటికే ఆయన నివాసం వద్దకు పోలీసులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. శాంతిభద్రతల నేపథ్యంలో తాడిపత్రికి వెళ్లేందుకు వీల్లేదంటూ అనంతపురం డీఎస్పీ వెంకటేశ్వర్లు, పుట్లూరు సిఐ సత్యబాబులు పెద్దారెడ్డికి నోటీసులు అందించి గృహ నిర్బంధం చేశారు. పోలీసుల సూచనతో ఆయన తాడిపత్రికి వెళ్లే నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేసుకున్నారు.

పోలీసు వలయంలో తాడిపత్రి

మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి వస్తున్నారన్న సమాచారంతో పోలీసులు పెద్ద సంఖ్యలో పట్టణంలో మోహరించారు. ప్రముఖ రాజకీయ నాయకుల ఇళ్లను పోలీసు వలయంలోకి తీసుకున్నారు. మున్సిపల్ ఛైర్మన్ జెసి.ప్రభాకర్ రెడ్డి అనుచరులు పెద్ద ఎత్తున సోమవారం ఉదయం ఆయన స్వగృహానికి చేరుకున్నారు. గత సార్వత్రిక ఎన్నికల అనంతరం జరిగిన సంఘటన దృష్ట్యా పట్టణంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ఉండేందుకు ఎఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. టిడిపి, వైసిపి నాయకుల ఇళ్లతో పాటు జూనియర్ కళాశాల మైదానంలో అదనపు బలగాలను మోహరించారు. డ్రోన్లను ఉపయోగించి పరిసర ప్రాంతాలను క్షుణంగా పరిశీలించారు. ఎఎస్పీ జెసి నివాసం వద్దకెళ్లి ఆయన అనుచరులను అక్కడి నుంచి పంపించేశారు. మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని తాడిపత్రికి రాకుండా పోలీసులు గృహ నిర్బంధం చేస్తున్నట్లు ప్రకటించడంతో పరిస్థితి శాంతించింది.

'పురం' టిడిపి కైవసం..!

◆ మున్సిపల్ ఛైర్మన్‌గా రమేష్ కుమార్ ఎన్నిక ◆ టిడిపికి జై కొట్టిన వైసిపి కౌన్సిలర్లు

ప్రజాశక్తి హిందూపురం

హిందూపురం మున్సిపల్ పీఠాన్ని టీడీపీ కైవసం చేసుకుంది. 6వ వార్డు కౌన్సిలర్ రమేష్ కుమార్ హిందూపురం 22వ మున్సిపల్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. చేతులెత్తే విధానంలో ప్రొసీడింగ్ అధికారి ఆనంద్ కుమార్ నిర్వహించిన ఎన్నికలో టిడిపి మద్దతుతో బరిలో నిలిచిన రమేష్‌కుమార్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలో ఎక్స్‌అఫిషియో హోదాలో ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. వీరితో పాటు 23 మంది కౌన్సిలర్లు రమేష్‌ను బలపరచడంతో ఛైర్మన్ టిడిపి వశం అయ్యింది. వైసీపీ తరపున ఛైర్మన్ అభ్యర్థిగా బరిలో నిలిచిన 3వ వార్డు కౌన్సిలర్ లక్ష్మికి అనుకూలంగా 14 ఓట్లు పడ్డాయి. వైసిపికి చెందిన ముగ్గురు కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు. టిడిపి బలపర్చిన అభ్యర్థి రమేష్ కుమార్‌కు సంపూర్ణ మెజార్టీ ఉండడంతో ఛైర్మన్‌గా ఆయన్ను ప్రొసీడింగ్ అధికారి ఆనంద్ కుమార్ ప్రకటించారు. ఎన్నిక అనంతరం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ఎంపీ పార్థసారథి సమక్షంలో ప్రొసీడింగ్ అధికారి రమేష్ కుమార్‌కు డిక్లరేషన్ అందించి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, తహశీల్దార్ వెంకటేశు, ఉప తహసిల్దార్ మైనుద్దీన్, కౌన్సిలర్లు

టిడిపి కౌన్సిలర్లతో విజయసంకేతం చూపుతున్న ఎమ్మెల్యే బాలకృష్ణ, ఎంపీ పార్థసారథి

ఛైర్మన్ రమేష్ కుమార్

వైసిపి కౌన్సిలర్ల నిరసన

ఛైర్మన్ ఎన్నికలో అధికారులు ఏక పక్షంగా వ్యవహరించారని వైసిపి కౌన్సిలర్లు ఆరోపించారు. కౌన్సిల్ ప్రత్యేక సమావేశాన్ని వైసీపీ కౌన్సిలర్లు బహిష్కరించి బయటకు వెళ్లిపోయారు. అధికార పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇదే సమయంలో జై బాలయ్య అంటూ టీడీపీ కౌన్సిలర్ల నినాదాలు చేశారు.

చక్రం తిప్పిన బాలయ్య

గత మున్సిపల్ ఎన్నికల్లో హిందూపురం మున్సిపాలిటీ లోని 38 వార్డుల్లో వైసీపీ 29 గెలుచుకుంది. టిడిపి ఆరు స్థానాలకే పరిమితం అయింది. బీజేపీ, ఎంఐఎం చెరో ఒక్కో వార్డు గెలుచుకోగా స్వతంత్ర అభ్యర్థి ఒకరు గెలిచారు. స్వతంత్ర అభ్యర్థి గెలిచిన వెంటనే వైసిపిలో చేరారు. 30 స్థానాలతో పురపాలక సంఘంలో వైసిపి అధికారం చేపట్టింది. కూటమి అధికారంలోకి వచ్చాక అధికార పార్టీ నాయకులు మున్సిపల్ స్థానాన్ని ఎలాగైనా కైవశం చేసుకోవాలని పావులు కదిపారు. ఈ నేపథ్యంలో గత ఆరు నెలల క్రితం ఛైర్‌పర్సన్ ఇంద్రజ తన పదవికి రాజీనామ చేశారు. ఇంద్రజతో పాటు మరో 11 మంది కౌన్సిలర్లు వైసిపికి రాజీనామ

టిడిపి మద్దతు కౌన్సిలర్లతో మున్సిపల్ కార్యాలయంలోకి వస్తున్న బాలకృష్ణ

చేసి బాలకృష్ణ సమక్షంలో టిడిపిలో చేరారు. వీరితో పాటు స్వతంత్ర అభ్యర్థి, ఎంఐఎం, బిజెపి కౌన్సిలర్లు టిడిపికి మద్దతు తెలిపారు. హిందూపురం ఛైర్మన్ పీఠం ఎలాగైన టిడిపి ఖాతాలో వేసుకోవాలని ఎమ్మెల్యే బాలకృష్ణ చక్రం తిప్పారు. మూడు నెలల క్రితమే ఎన్నికలు వస్తాయని టిడిపి ఆశించి క్యాంపు రాజకీయాలు చేసింది. విజయవాడ వరదల కారణంగా ఎన్నిక కార్యక్రమం ఆలస్యం అయ్యింది. ఎన్నికల కమిషన్ 3వ తేదీ ఛైర్మన్ ఎన్నిక నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేసింది. వెంటనే అప్రమత్తమైనా టిడిపి వారి కౌన్సిలర్లతో పాటు పార్టీలో చేరిన వైసిపి కౌన్సిలర్లను క్యాంపునకు తరలించింది. సోమవారం ఛైర్మన్ ఎన్నిక సమయంలో వారిని ప్రత్యేక వాహనంలో మున్సిపల్ కార్యాలయానికి తీసుకొచ్చారు. ఎన్నిక నిర్వహణ, కౌన్సిలర్లు మద్దతు తెలపడం.. ఛైర్మన్‌గా టిడిపి అభ్యర్థి రమేష్ కుమార్ గెలవడం చకచకా జరిగాయి. గతంలో అధికారం లేక చేజారిన మున్సిపల్ పీఠాన్ని టిడిపి అధికారంలోకి వచ్చిన అనంతరం వారి ఖాతలో వేసుకుంది.

జవాబుదారీతనంతో సమస్యల పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను అధికారులు జవాబుదారీతనంతో పరిష్కరించాలని కలెక్టర్ టిఎస్.చేతన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో 224 అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఒ విజయ సారథి, డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ, పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎంతో నమ్మకంతో కలెక్టరేట్‌కు వస్తారన్నారు. ఇలాంటి సమయంలో వారి అర్జీలను పరిశీలించి పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం, ఇన్‌ఛార్జి మంత్రి నుంచి వచ్చిన వినతులనూ పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిఎం నాగరాజు, ఎపిఎంవైపి పీడీ సుదర్శన్, సిపిఒ విజయకుమార్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ టిఎస్.చేతన్

10 నుంచి నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాలు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 10 నుంచి 17వ తేదీ వరకు జరిగే నులిపురుగుల నివారణ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో నులిపురుగుల నివారణ పోస్టర్లను విడుదల చేశారు. పిల్లలకు ఆల్‌బెండజోల్ మాత్రలను ఇచ్చే ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలో నిర్వహించాలన్నారు.

పైపులను పరిశీలిస్తున్న ఇరిగేషన్ అధికారులు

చెరువు మరువ పరిశీలన

ప్రజాశక్తి-రొద్దం

మండలంలోని రొద్దం చిన్న చెరువు మరువ, కాలువలు, పైపులు దెబ్బ తిని నీరు వృథా అవు తోంది. ఈ విషయం తెలిసి సోమవారం ఇరిగేషన్ అధికారులు మరువను పరిశీలించి మాట్లాడారు. ఇప్పటికే రూ. 1.23 కోట్ల అంచనా వ్యయంతో నివేదికలు పంపించామని, నిధులు విడుదల కాగానే మరమ్మతులు ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే చెరువు కట్టపై ఉన్న చెట్లను తొలగించడానికి కూడా రూ. 5 లక్షల అంచనా వ్యయంతో నివేదికలు పంపించామని తెలిపారు. కాగా మరువ కింద భూమిని, కాలువలను కొందరు ఆక్రమించుకొని పంటలు పండిస్తున్నారని, దీంతో మరువ వచ్చినప్పుడు నీరు కింద భాగాన వెళ్తూ మరువ మొత్తం కోతకు గురైనట్లు రైతులు వాపోయారు. ఈ చెరువు కింద 4 వేలకు పైగా ఆయకట్టు ఉందని, ఎక్కడికక్కడ పైపులు పగిలిపోయి, తూములు మూసుకుపోవడంతో నీరందక పంటలు నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల విన్నపం మేరకు అధికారులు ఆయా ప్రాంతాల్లో కాలువలను పరిశీలించి మరమ్మతులు చేపడుతానమి తెలిపారు. అధికారుల వెంట టిడిపి నాయకులు వీరాంజి, అక్బర్, మాజీ ఎంపీటీసీలు చంద్ర, చెన్నకేశవులు, గోపాల్, కనుమప్ప, రైతులు ఉన్నారు.

క్రీడల అభివృద్ధికి చర్యలు

శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శాప్ ఛైర్మన్ రవినాయుడు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అనంతపురం జిల్లాలో క్రీడల అభివద్ధికి చర్యలు చేపడుతు న్నామని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. అనంతపురం డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీని సోమవారం ఆయన సందర్శించారు. ఆర్చరీ, ఫెన్సింగ్, కబడ్డీ, వివిధ స్పోర్ట్స్ కోర్టులను పరిశీలించారు. డీఎస్ఏ నిర్వహణ, అభివద్ధి పనుల పురోగతి, క్రీడావసతుల కల్పనపై ఆరా తీశారు. అనంతరం ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. అనంతపురంలో స్టేడియం ఏర్పాటుకు స్థల సమస్య ఏర్పడిందని, మల్టీపర్పస్ స్టేడియానికి అనుగుణంగా సెంట్రల్ యూనివర్సిటీ సమీపంలో 15 ఎకరాల స్థలాన్ని గుర్తించామని వివరించారు. స్థల సేకరణలో సాంకేతిక సమస్యలున్నప్పటికీ ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్ సాయంతో త్వరలోనే స్టేడియం ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు. కేంద్ర ప్రభుత్వం, శాప్ నిధులతో అనంతపురంలో స్పోర్ట్స్ ట్రెనింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. అనంతపురం డీఎస్ఏ అభివృద్ధికి నిర్ధిష్టమైన ప్రణాళికలతో డీపీఆర్‌లు సిద్ధం చేశామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం క్రీడారంగాన్ని రాజకీయక్రీడగా మార్చిందని విమర్శించారు. ఆడుదాం ఆంధ్రా పేరుతో రూ.119 కోట్లను వైసీపీ ప్రభుత్వం కొల్లగొట్టిందన్నారు. పాఠశాల స్థాయి నుంచే క్రీడాకారులను తయారుచేయాలనేది విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి సంకల్పం అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో వైసీపీ యువతను, విద్యార్థులను తప్పుదోవపట్టిస్తుందని, ఫీజుపోరు పేరుతో యువతను రాజకీయంగా వాడుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డిఎస్‌డిఒ విజయభాస్కర్, డీఎస్ఏ సెక్రెటరీ సుబ్బారావు, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బుగ్గయ్య చౌదరి పాల్గొన్నారు.

'రోడ్డు వేయించాకే గ్రామంలో అడుగుపెట్టా' : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చెన్నేకొత్తపల్లి

రాప్తాడు నియోజకవర్గంలో ఎక్కడా రోడ్డు సమస్య లేకుండా చేయడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. మండలంలోని నాగసముద్రం గ్రామంలో నూతనంగా నిర్మించిన రోడ్డును సోమవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా ఈ గ్రామానికి రోడ్డు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు. ఎన్నికల సమయంలో 'మీ ఊరికి రోడ్డు వేసిన తర్వాతే మళ్లీ గ్రామంలో అడుగు పెడతానని మాట ఇచ్చాను.. ఆ మేరకు రోడ్డు వేసిన తర్వాతే గ్రామంలో అడుగు పెట్టాను' అని తెలిపారు. గత ఐదేళ్లలో ఒక్క అడుగు కూడా రోడ్డు వేయని అసమర్ధ నాయకుడు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే రూ. 1.42 కోట్ల వ్యయంతో 1.85 కిలోమీటర్ల రోడ్డు వేశామన్నారు. గ్రామంలో ఇంకా చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేయాల్సి ఉందన్నారు. నియోజకవర్గంలో గతంలో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆపిన రోడ్లన్నీ మళ్లీ ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. అంతకుముందు గ్రామస్తులు ఎమ్మెల్యేపై పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికి ఎడ్లబండిపై గ్రామంలోకి తీసుకొచ్చారు. బాణసంచా పేల్చారు.

నాగసముద్రంలో రోడ్డు శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సునీత

అత్యాచార నిందితుడిని కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-మడకశిర

అయోధ్య సమీపంలో దళిత యువతి పై అత్యాచారం చేసి అతి కిరాతకంగా హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంఆర్.హనుమంతు డిమాండ చేశారు. పట్టణంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లయినా నేటికీ దళితులకు సామాజిక భద్రత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. యువతి కనిపించడం లేదని బంధువులు ఫిర్యాదు చేసినా అక్కడి పోలీసులు సరిగ్గా స్పందించకపోవడం సిగ్గు చేట న్నారు. ఈ విషయాన్ని దళిత ఎంపిలు పార్లమెంటు లో ప్రధాని మోడీ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. దేశంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు.

'ప్రగతి, గ్లోబల్ జైన్'లో అక్షరాభ్యాసం

ప్రజాశక్తి-పెనుకొండ

పట్టణంలోని ప్రగతి, గ్లోబల్ జెన్ పాఠశాలలో సోమవారం కరస్పాండెంట్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ విద్యార్థులకు వసంత పంచమి విశిష్టతను వివరించారు. అనంతరం పలువురు చిన్నారుల చేత అక్షరాభ్యాసం చేయించి పలకలు, బ్యాగులు అందజేశారు.

పాఠశాలలో పత్యేక పూజలు చేస్తున్న యాజమాన్యం

ఉనికి కోసమే శంకరనారాయణ విమర్శలు : టిడిపి

ప్రజాశక్తి-పెనుకొండ

పెనుకొండలో ఓటు హక్కు కూడా లేని మాజీ మంత్రి శంకరనారాయణ కేవలం తన ఉనికి కోసమే మంత్రి సవితపై అనవసర విమర్శలు చేస్తున్నారని పట్టణ టిడిపి నాయకులు మండి పడ్డారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో సోమ వారం వారు విలేకరులతో మాట్లాడారు. మంత్రి సవిత నియోజకవర్గంలోని చెరువులకు నీళ్ల తీసుకు రాలేదని మాజీ మంత్రి వ్యాఖ్యలు చేయడం హాస్యా స్పదంగా ఉందన్నారు. గత వైసిపి ప్రభుత్వ నిర్వాకం తో హంద్రీనీవా కాలువలు మరమ్మతులకు నోచు కోలేదని, దాదాపు 11 చోట్ల గండ్లు పడగా మంత్రి సవిత ఇరిగేషన్ అధికారులతో చర్చించి రూ. 1.45 కోట్లు మంజూరు చేయించగా కాలువ మరమ్మతులు పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఆ పనులు పూర్తవగానే అన్ని చెరువులకు నీళ్లు నింపుతామన్నారు. నియోజక వర్గంలో మంత్రి చేస్తున్న అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేక పనికి మాలిన ఆరోపణలు చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, సీనియర్ నాయకులు నారాయణ స్వామి, చిన్న వెంకటరాముడు, రూరల్ కన్వీనర్ సిద్దయ్య, టౌన్ కన్వీనర్ శ్రీరాములు, బిజెపి రామకృష్ణ, జనసేన పార్టీ ఇన్‌ఛార్జి కుమార్, టౌన్ మహిళా అధ్యక్షురాలు రమణమ్మ పాల్గొన్నారు.

గోరంట్ల : మంత్రి సవితపై మాజీ మంత్రి శంకరనారాయణ చేసిన విమర్శలను టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్, నాయకులు తీవ్రంగా ఖండించారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రి సవిత చొరవతో హంద్రీనీవా కాలువల మరమ్మతులతో పాటు సీసీ, బీటీ రోడ్ల పనులు శర వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. వైసిపి హయాంలో అప్పటి మంత్రి శంకర నారాయణ నియోజకవర్గంలో ఏ ఒక్క పని కూడా శాశ్వతమైన పని చేయలేదని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణచౌదరి, నరేష్, రఘునాథ్‌రెడ్డి, వేణు రాయల్, జయరామ్, వెంకటరెడ్డి, డిష్ శ్రీనివాసులు, చంద్రారెడ్డి, మహమ్మద్ పాల్గొన్నారు.

పెనుకొండలో మాట్లాడుతున్న కూటమి నాయకులు

రాయలసీమ ద్రోహి చంద్రబాబు : మాజీమంత్రి

ప్రజాశక్తి-పెనుకొండ

రాయలసీమ ద్రోహి సిఎం చంద్రబాబు అని మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ విమర్శించారు. ఆయన సోమవారం పట్టణంలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 2014-19 సమయంలో పోలవరం ప్రాజెక్టు నుంచి రాయలసీమకు నీళ్లు తీసుకొస్తానని చంద్రబాబు కల్లిబొల్లి మాటలు చెప్పారన్నారు. ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు పోలవరం ఎత్తును 48 నుంచి 41 మీటర్లకు పరిమితం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి మద్దతు తెలపడం శోచనీయమన్నారు. తద్వారా రాయలసీమకు నికరజలాలు రాకుండా అడ్డుపడుతూ రాయలసీమ ద్రోహిగా మిగిలిపోతున్నారని మండిపడ్డారు. హంద్రీనీవా ద్వారా ఇక్కడి చెరువులకు కృష్ణా జలాలు తీసుకురావడంలో మంత్రి సవిత విఫలమయ్యారని, ఆమెకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే చెరువులు నింపాలని హితవు పలికారు. జగన్ ప్రభుత్వంలో పెనుకొండకు ప్రభుత్వ మెడికల్ కాలేజీ మంజూరు చేయించి సగం పనులు పూర్తి చేశామని, అది ప్రయివేటుపరం కాకుండా వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు వైద్యం అందజేయాల్సిన బాధ్యత మంత్రిపై ఉందని గుర్తుచేశారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి శంకరనారాయణ

జిఎంఎస్ గ్యాలరీ అధినేతకు ఉత్తమ నిర్మాత అవార్డు

ప్రజాశక్తి-గోరంట్ల

పట్టణానికి చెందిన జిఎంఎస్ గ్యాలరీ అధినేత జిఎం.సురేష్ ఉత్తమ నిర్మాత అవార్డు అందు కున్నారు. షార్ట్ ఫిలిం ఫెస్టివల్‌లో భాగంగా సోమవారం అనంతపురం నగరంలో ఫిలిం సొసైటీ అధ్య క్షులు రషీద్‌బాషా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిఎం.సురేష్ ఉత్తమ నిర్మాత అవార్డు అం దుకున్నారు. జిఎం.సురేష్‌కు ఉత్తమ నిర్మాత అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

అవార్డు అందుకుంటున్న జిఎం సురేష్

అడవిలో ఆకతాయిల నిప్పు.. ఎగసిపడుతున్న మంటలు

ప్రజాశక్తి-రొద్దం

ఆకతాయిలు నిప్పు పెట్టడంతో మండలంలోని పెనుకొండ-పావగడ ప్రధాన రహదారి పక్కన అటవీ ప్రాంతంలో పెద్దఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. పెనుకొండ ప్లేట్ల వద్ద గుర్తు తెలియని వ్యక్తులు అడవికి నిప్పు పెట్టడంతో సోమవారం పెద్ద పెద్ద చెట్లు కాలి బూదిదైపోయాయి. ఏటా ఎండాకాలంలో నిప్పు పెడుతున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నా అధికారుల్లో ఎలాంటి చలనం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇకనైనా అటవీ శాఖ అధికారులు రోడ్డు పక్కన కంచె ఏర్పాటు చేసి చెట్లను కాపాడాలని, ఎండాకాలం ముందు అటవీ ప్రాంతంలో సిబ్బందిని ఏర్పాటు చేసిన అడవులను కాపాడాలని ర్పజలు కోరుతున్నారు. అడవిలో నిప్పు పెట్టిన వారిని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని, ఇలాంట సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అటవీ ప్రాంతంలో ఎగసిపడుతున్న మంటలు

రూ.312 కోట్లతో 'పురం' అభివృద్ధి : ఎమ్మెల్యే

విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలకృష్ణ

ప్రజాశక్తి-హిందూపురం

అభివృద్ధిని ఆశించి గెలిచిన కౌన్సిలర్లు తమ వార్డుల్లో గత ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి చేపట్టలేదని, వారి వార్డులను అభివృద్ధి చేసుకోవాలన్న సంకల్పంతో స్వచ్ఛందంగా వైసిపికి రాజీనామా చేసి టిడిపిలో చేరారనిహిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ అన్నారు. సోమవారం మున్సిపల్ చైర్మన్‌గా రమేష్ కుమార్ ఎంపిక అనంతరం చైర్మన్ చాంబర్‌లో ఎంపీ పార్థసారథి, నూతనంగా ఎంపిక అయిన చైర్మన్ రమేష్ కుమార్, కౌన్సిలర్లతో కలిసి బాలకృష్ణ స్థానిక విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని అన్నారు. తమ వార్డులను అభివృద్ధి చేయాలని ఎంతో ఆశతో గెలిచిన కౌన్సిలర్లకు నిరాశే మిగిలిందన్నారు. ఈ నేపథ్యంలో వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ వార్డులను అభివృద్ధి చేసుకోవాలని కొంతమంది కౌన్సిలర్లు టిడిపిలో చేరానని అన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నామన్నారు. గతంలో టిడిపి అధికారంలో ఉన్న సమయంలో హిందూపురం పట్టణ అభివృద్ధి కోసం రూ. 66 కోట్లు తీసుకురావడం జరిగిందన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వంరివర్స్ టెండరింగ్ విధానం పేరుతో మంజూరు చేసిన నిధులను విడుదల చేయలేదన్నారు. ఈ విషయంపై అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించామన్నారు. హిందూపురం అభివృద్ధికి ప్రత్యేక అనుధులు కేటాయించాలని కోరామని చెపారు. ఆయన సరే అని చెప్పిన వెంటనే పురం అభివృద్ధి కోసం ప్రత్యేక డిపిఆర్ ను సిద్ధం చేయాలని మున్సిపల్ శాఖ అధికారులకు ఆదేశించామన్నారు. పట్టణ వ్యాప్తంగా సిసి రహదారులతో పాటు మురుగు కాలువల ఏర్పాటు కోసం రూ 92 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. దీంతోపాటు పట్టణంలో ప్రతి ఇంటికి నీటిని అందించాలని, దీనికి ప్రత్యేక పైప్ లైన్ ఏర్పాటు, ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణాలు తదితర వాటికి 120 కోట్లు అవసరమని అంచనాలు సిద్ధం చేశామన్నారు. ఈ రెండు కూడా ఆర్థిక శాఖలో మంజూరు కోసం సిద్ధంగా ఉన్నాయని త్వరలో రూ. 212 కోట్లు నిధులు మంజూరు అవుతాయని చెప్పారు. దీంతోపాటు పట్టణ అభివృద్ధి కోసం మరో రూ. 100 కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కోరగా ఆయన వెంటనే అంగీకరించారని తెలిపారు. మొత్తం రూ.312 కోట్లతో హిందూపురం పట్టణాన్ని సర్వ సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. దీంతో పాటు పరిశ్రమలను తీసుకొని వచ్చి ఈ ప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్ నందమూరి బాలకృష్ణకు, ఎంపీ పార్థసారథితో పాటు కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు అంజినప్ప, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

తనకు పద్మ భూషణ్ కాదు.... ఎన్.టి.ఆర్ కు భారతరత్న వస్తేనే సంతృప్తి

తనకు పద్మభూషణ్ అవార్డు రావడం పై సంతృప్తి లేదని టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రజా సంక్షేమ పాలనకు నాంది పలికిన నందమూరి తారక రామారావు కు భారతరత్న అవార్డు వచ్చినప్పుడే తనకు సంతృప్తి లభిస్తుందని హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ అన్నారు. సోమవారం హిందూపురం మున్సిపల్ చైర్మన్ ఛాంబర్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భారత ప్రభుత్వం తనకు పద్మభూషణ్ అవార్డు ప్రకటించడంపై సంతృప్తిగా లేదన్నారు. తనకన్నా నటనలో ఎంతో గొప్ప వ్యక్తి, పార్టీని స్థాపించి అనతి కాలంలోనే అధికారం చేపట్టి ప్రజా సంక్షేమ పాలనకు నాంది పలికిన ఎన్టీ రామారావుకు భారతరత్న ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. భారత ప్రభుత్వం ఎన్టీఆర్ కు భారతరత్న ప్రకటిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అదే విధంగా పార్టీ అభివృద్ధి కోసం రాష్ట్రంలో ఎక్కడైనా తన సేవలను పార్టీ వినియోగించుకోవచ్చని అన్నారు.

కంది పంట దగ్ధం

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

పుట్టపర్తి మండలం బొంతలపల్లి గ్రామ పొలంలో గుర్తుతెలియని వ్యక్తులు అడవికి నిప్పు పెట్టడం వల్ల ఓరైతుకు చెందిన కంది పంట అగ్నికి ఆహుతి అయింది. ఈ మేరకు బాధిత రైతు కేశవయ్య మాట్లాడుతూ తాను 1.30 ఎకరాల పొలంలో కంది పంట వేశానని అయితే చేతికి అందే సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు అడవికి నిప్పు పెట్టడం వల్ల కంది పంట పూర్తిగా కాలిపోయిందని అన్నారు. అదేవిధంగా సమీపంలో ఉన్న పశువులకు నిలువ చేసి ఉన్న గడ్డివామి సైతం కాలిపోయి బూడిదైందని వాపోయారు. అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇచ్చే లోపే పొలం నలువైపులా మంటలు చెలరేగి పంట మొత్తం పూర్తిగా దగ్ధమైందన్నారు. దాదాపుగా 10 క్వింటాళ్లు కందులు అవుతాయనుకుంటున్న సమయంలో ఇలా కాలిపోయి బూడిద అయిందన్నారు. మొత్తం మీద రూ.60 నుంచి 70 వేల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని తెలిపారు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా అటవీ శాఖ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. సంబంధిత అధికారులు తనను ఆదుకోవాలని కోరారు.

తాడిమర్రి మండలంలో చీనీచెట్లు ....

ప్రజాశక్తి - తాడిమర్రి

మండల పరిధిలోని చిల్ల కొండయ్య పల్లిలోని ఇద్దరు రైతులకు చెందిన చీనీచెట్లు, డ్రిప్ పరికరాలను గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు అంటించారు. ఈ దుర్ఘటనలో నాగేంద్ర, గురు ప్రసాద్ అనే రైతులకు చెందిన 20 చీనీ చెట్లు కాలిపోవడంతో పాటు 50వేల రూపాయలువిలువ చేసే డ్రిప్పు పరికరాలు కాలిపోయాయి. పొలానికి నిప్పు అంటుకోవడాన్ని గమనించిన అటుగా పోతున్న రైతు చూసి సమాచారం ఇవ్వటంతో గ్రామస్తులు మంటలను ఆర్పారు.

రోడ్డు ప్రమాదంలో రెండు ఎద్దులు మృతి

ప్రజాశక్తి - ముదిగుబ్బ

మండల కేంద్రంలోని జాతీయ రహదారి బిఎస్ఎన్ఎల్ టవర్ మలుపు సమీపాన సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు ఎద్దులు మృతిచెందాయి. ముదిగుబ్బ నుండి సంకేపల్లి వైపు వెళుతున్న ఎద్దుల బండిని పాల కంటైనర్ లారీ వెనుక వైపున ఢీకొంది ఈ ప్రమాదంలో రెండు ఎద్దులు అక్కడికక్కడే మృతిచెందాయి. రైతు చంద్రశేఖర్ కు స్వల్ప గాయాలు అయ్యాయి.

స్థల వివాదంలో పలువురిపై కేసు

ప్రజాశక్తి - కదిరిటౌన్

పట్టణంలోని ఎన్‌జిఒ కాలనీలో చోటు చేసుకున్న భూమి వివాదంలో పలువురి పై కేసు నమోదు చేసినట్లు పట్టణ సిఐ నారాయణరెడ్డి తెలిపారు. యర్రగుంట పల్లి గ్రామానికి చెందిన కొయ్య రాజేంద్ర, రాజేంద్ర, శ్రీనివాసులు, కుందిరి సూర్య నారాయణ, శ్రీనివాసులు, అమరతో పాటు మరి కొంత మందితో కలసి ఎన్‌జిఒకాలనీలో తనకు చెందిన భూమిలోకి అక్రమంగా ప్రవేశించి, అందులో వున్న సరిహద్దు గుర్తు రాళ్లను దౌర్జన్యంగా తొలగిస్తుండగా అడ్డుపడిన తనతో పాటు తన తల్లిపై దాడి చేశారని. అదే గ్రామానికి చెందిన కంకణాల అంజనమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

ఎక్సైజ్ స్టేషన్ తనిఖీ

ప్రజాశక్తి -ధర్మవరం రూరల్

ధర్మవరం ఎక్సైజ్ పోలీసుస్టేషన్‌ను ఆ శాఖ జిల్లా డిప్యూటీ కమిషనర్ నాగ మద్దయ్య సోమవారం తనిఖీ చేశారు.స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించారు, తరువాత మండల పరిధిలో వున్న గౌడ్ కులస్థులతో సమావేశం నిర్వహించారు. గీతకార్మికుల కుటుంబాలు ఈనెల ఐదో తేదీలోపు మద్యం షాపులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఇసుక టిప్పర్లు స్వాధీనం

ప్రజాశక్తి - బత్తలపల్లి

చిత్రావతి నది నుండి అక్రమంగా ఇసుక తీసుకు వెళుతున్న టిప్పర్ తో పాటు మరో మూడు టిప్పర్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సోమశేఖర్ తెలిపారు.సోమవారం చిత్రావతి నది నుండి ఇసుక తీసుకు వెళ తున్న టిప్పర్ బత్తలపల్లి నుండి ధర్మవరం వైపు వెళ్లే అవుటర్ రింగ్‌రోడ్ వద్ద స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా చిత్రావతి నది సమీపంలోని రామాపురం వద్ద ఇసుకను తీసుకుని వెళ్లడానికి వచ్చిన మూడు ఖాళీ టిప్పర్లను బత్తలపల్లి రెవిన్యూ సిబ్బందితో కలిసి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులతో పాటు ఓబులాపురం విఆర్ఓ రాజశేఖర్, విఆర్ఎ నారాయణస్వామి తదితరులు ఉన్నారు.

నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్.. కేసు నమోదు..

ప్రజాశక్తి - కదిరి టౌన్

నకిలీ పత్రాలతో భూమి రిజిస్టర్ చేసుకున్న వ్యక్తుల పై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ నారాయణరెడ్డి తెలిపారు. కదిరి టౌన్ నల్లగుట్ట వీధికి చెందిన ఎద్దుల కృష్ణమూర్తి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. కదిరి మునిసిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 1740లో ఎకరా, 1738-2లో 24 సెంట్ల స్థలంలో తన ప్రమేయం లేకుండా దొంగ పత్రాలు సృష్టించి కౌలేపల్లి అంజాద్ ఖాన్ అలియాస్ మెగా అంజాద్, అంజాద్ ఖాన్ భార్య మున్వరున్నిసా, డాక్యుమెంట్ రైటర్ జయకృష్ణ యాదవ్, కదిరి సబ్ రిజిస్టర్ ఆఫీస్ సిబ్బంది, రెవిన్యూ ఆఫీస్ సిబ్బందితో కుమ్మక్కై 24 సెంట్ల ఆస్తికి సంబందించిన పత్రాలను మార్చారని బాధితుడు ఫిర్యాదు చేశాడన్నారు. విలువైన పత్రాలను పోర్జరీ చేసి, వారికి చెందిన ఆస్తిని కదిరి సబ్ రిజిస్టర్ ఆఫీస్‌లో రికార్డులు మార్చి మున్వరున్నిసా పేరు మీద మార్చుకున్నారని బాధితుడు కృష్ణమూర్తి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

ఎస్సీ,ఎస్టీ కేసుపై విచారణ

ప్రజాశక్తి - గాండ్లపెంట్ల

మండల పరిధిలోని మల్ల మీద పల్లి పంచాయతీలోని బనాన్ చెరువుపల్లి కి చెందిన మూడే మేఘన ఫిర్యాదు మేరకు నమోదైన ఎస్సీ,ఎస్టీ కేసును డీఎస్పీ వీరనారాయణస్వామి సోమవారం విచారణ జరిపారు. నాలుగు రోజుల కిందట అందించిన ఫిర్యాదు మేరకు ఆయన గ్రామంలో విచారణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ నాగేంద్ర, ఇన్‌ఛార్జి ఎస్ఐ వలిబాషా, జమేదార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

హైదరాబాద్‌కు వెళ్లి పింఛను అందజేత

ప్రజాశక్తి - తనకల్లు

మండల పరిధిలోని. గేమేనాయక్ తండా పంచాయతీ కమతంపల్లికి చెందిన వక్కల అల్లా బకాష్ అనే వ్యక్తి 2 నెలల నుంచి క్యాన్సర్ తో బాధపడుతు హైదరాబాద్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆయనకు ప్రతి నెలా పింఛను వస్తోంది. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి ఆంజనేయులు హైదరాబాద్ కి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ను అల్లాబకాష్‌కు అందజేశారు. మానవతా దృక్పథంతో అంత దూరం వెళ్లి బాధితుడికి పింఛను అందజేసిన కార్యదర్శిని గ్రామస్తులు అభినందించారు.

వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

జాతీయ భద్రతా మాసోత్సవాల్లో భాగంగా పట్టణంలోని శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో రహదారి-భద్రత అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎస్ ఎస్ ఎస్ పికకరణం హర్షవర్ధన్ తెలిపారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేయనున్నట్లు ఆయన చెప్పారు.

పంటకోత ప్రయోగాలు

ప్రజాశక్తి బత్తలపల్లి

ఖరీఫ్ సీజన్లో వర్షాధార పంటగా సాగుచేసిన కంది పంటలో పంటల దిగుబడి అంచనా కోసం అధికారులు పంట కోత ప్రయోగాలు నిర్వహించారు.సోమవారం మండలంలోని ఈదుల ముష్టూరు, సంగాల, దంపెట్ల గ్రామాలలో ఎఎస్ఒ డాక్టర్ లక్ష్మీ నరసింహశర్మ ఆధ్వర్యంలో పంట కోత ప్రయోగాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు ఉపేందర్ రెడ్డి, శ్రీనివాసులు, విఎఎలు, నికితకుమారి, సునీత,ఎంపీఈవో రవి, ఇన్సూరెన్స్ మండల కోఆర్డినేటర్ ఎర్రిస్వామి,శ్యామ్యూల్, కష్ణమూర్తి,మంజునాథ, మహేష్, ఆయా గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెస్తాం

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవాన్ని తేవడానికి సమన్వయంతో పనిచేస్తామని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటా సత్యం పేర్కొన్నారు. సోమవారం స్థానిక కోట గార్డెన్ వద్ద అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి కోటాసత్యంను కలిశారు. ఈ సందర్భంగా కోట సత్యం మాట్లాడుతూ దేశానికైనా, రాష్ట్రానికైనా న్యాయం జరగాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. అనంతరం అనంతపురం జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీకి పూర్వ వైభవం తేవడానికి కలసికట్టుగా పనిచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గుంతకల్ టౌన్ ప్రెసిడెంట్ మహేష్, ఆలం నవాబ్, తాయిదాస్, నబి రసూల్ తదితరులు పాల్గొన్నారు

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఏడు మండలాల ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని ఆర్డీవో మహేష్ తెలిపారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో డివిజన్ పరిధిలోని వివిధ ప్రభుత్వ విభాగాల అధి కారులతో సమా వేశమయ్యారు. ప్రజల సమస్యలను అర్జీల ద్వారా స్వీకరించి, వాటిని కంప్యూటర్లో నమోదు చేసి, విచారణ అనంతరం న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడు మండలాలలోని వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

వసంత పంచమి వేడుకలు

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి రూరల్ పరిధిలోని ఎరుకలవాండ్ల పల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో సోమవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సరస్వతీ దేవి ఆలయంలో పాఠశాల ప్రిన్సిపల్ యంయస్. కిరణ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

హిందూపురం : హిందూపురం పట్టణంలోని పాంచజన్య బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో సోమవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు పిఎస్ శ్రీనివాసులు, కరస్పాండెంట్ నందకుమార్, ఏడి సిత్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయిత్రి , ఎఓ భాస్కర్, సూపరింటెండెంట్ విజయేంద్ర , సహ ప్రధానోపాధ్యాయులు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్ ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పక్కదారి పడుతున్న 'మధ్యాహ్నభోజనం' సరుకులు

బియ్యం, కోడిగ్రుడ్లు తరలిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-నంబులపూలకుంట

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వినియోగించాల్సిన మధ్యాహ్నభోజన పథకం సరుకులు పక్కదారి పడుతున్నాయని సిపిఎం మండల నాయకులు గంగిరెడ్డి,మల్లిరెడ్డి తెలిపారు. ఈ మేరకు వారు సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఆదివారం సెలవు రోజు మధ్యాహ్న భోజనం సరుకులు, సామాగ్రి ఉన్న గదిని తెరిచి నాలుగు బస్తాల బియ్యం,360 కోడి గుడ్లు తరలిస్తుండగా పాఠశాల కమిటీ చైర్మన్ అడ్డుకున్నారని తెలిపారు. సరుకులు తరలిస్తున్న వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వత్తాసు పలకడం ఆశ్చర్యంగా ఉందన్నారు. సెలవు దినాలలో పాఠశాలకు సంబంధించిన తాళం చెవులు ఎవరు దగ్గర వుంచుకోవాలంటూ వారు ప్రశ్నించారు. సాధారణంగా మధ్యాహ్న భోజనం పాఠశాలలో చేయిస్తారా లేకుంటే ఇంటి వద్ద నుంచి చేసుకుని వచ్చి విద్యార్థులకు వడ్డిస్తారా అంటూ ప్రశ్నించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను బట్టి ఆ రోజు మెనూ ప్రకారమా వంట చేయాల్సుందన్నారు.కానీ ఇక్కడ మాత్రం ఎంత మంది విద్యార్థులు వస్తారనే విషయం తెలియకుండానే బియ్యం,గుడ్లు ఏవిధంగా ఇస్తారన్నారు. అంతేకాకుండా పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యా బోధనపై దృష్టిసారించాలని రాజకీయాలు చేయరాదని కూటమి నాయకులు షేక్ బాబ్జాన్ హితవు పలికారు. మధ్యాహ్నభోజనం సరుకులు పక్కదారి పట్టిన విషయాన్నికలెక్టరు దష్టికి తీసుకెళతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జి రమణ,చాంద్ బాషా,కొవ్వూరు వెంకటరమణ, రామమోహన్, సిఐటియు నాయకులు నాగరాజు,రమణ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలి: సిఐటియు

కమిషనర్‌తో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి -ధర్మవరం రూరల్

ధర్మవరం మున్సిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలని సిఐటియు నాయకులు కోరారు. ఈ మేరకు ఆసంఘం నాయకులు సోమవారం స్థానిక మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల నాయకులు .జెవి. రమణ టి.అయూబ్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ మున్సిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న కంటెంజెంట్ ఆయాలకు అక్టోబర్ నెల నుంచి ఇప్పటివరకు వేతనాలు రాకపోవడంతో వారి కుటుంబాలు అనేక రకాల ఇబ్బందులకు గురి అవుతున్నాయన్నారు. చాలీచాలని వేతనాలతో ఆర్థికంగా చాలా వెనుకబడి ఉన్నారని, వారి కుటుంబాలు పోషించుకోవడానికి అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వ రంగాలలో పనిచేస్తున్నా అతి తక్కువ వేతనం కేవలం 4వేల రూపాయలతో వారు చాలా కష్టాల పాలవుతున్నారని ఇటువంటి చిరు ఉద్యోగులకు ప్రతినెల ఐదో తారీకు లోపు వేతనాలు మంజూరు చేయాలని కోరారు. స్పందించిన కమిషనర్ రెండు రోజులలోపు వారి వేతనాలను మంజూరయ్యేటట్లు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎల్ ఆదినారాయణ, ఎస్. హైదర్ వలి, స్కూలు ఆయాల కమిటీ నాయకులు. చౌడమ్మ, జయమ్మ, ప్రమీల, నాగలక్ష్మి ,నాగరత్న, నాగమ్మ, గంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అడ్మిషన్ల పై చర్యలకు డిమాండ్

ప్రజాశక్తి-హిందూపురం

విద్యా సంవత్సరం ఇంకా కొనసాగుతుండగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రీ ప్రైమరీ యూకేజీ, ఎల్ కేజీలను నడుపుతున్న కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మండల విద్యాశాఖ అధికారి గంగప్ప, మండల పరిషత్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్, మంజునాథ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఎంఇఒకు వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రభుత్వ పాఠశాలలను కాపాడండి

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాలల మనుగడను కాపాడాలని వైయస్సార్ టిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డిమాండ్ చేశారు. సోమవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం పేద మధ్యతరగతి వర్గాలకు చెందిన విద్యార్థులకు సంస్కరణ పేరుతో ఆవాసాలకు దూరంగా పాఠశాలలలోకి 3,4,5 తరగతులను కలిపి వేయడం సరికాదన్నారు. ఆవాసంలో కేవలం 1,2 తరగతులను మాత్రమే ఉంచితే అందులో అతి తక్కువ మంది విద్యార్థులు మిగులుతారన్నారు. ఉన్న విద్యార్థులు కూడా ప్రైవేట్ పాఠశాలలకు వెళితే ఆయా పాఠశాలలు మూతపడతాయన్నారు. 117 జీవోను రద్దు చేస్తామని చెప్పిన ప్రభుత్వం సంస్కరణల పేరుతో ఉపాధ్యాయుల పోస్టులకే ఎసరు పెడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నత పాఠశాలలో ఒకే మీడియం ప్రవేశ పెట్టడం వల్ల స్కూల్ అసిస్టెంట్లు పోస్టులు కూడా అత్యధికంగా మిగిలి ఎస్ జి టి లకు పదోన్నతి కలగానే మిగిలిపోతుందన్నారు. ఒకటి నుంచి ఐదు వరకు ఆయా ఆవాసాల్లో ఉపాధ్యాయులను విద్యార్థుల నిష్పత్తి ప్రకారం నియమించి పేద విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పించాలన్నారు.

కూటమి ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం అపహాస్యం : వైసిపి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-హిందూపురం

ప్రజాస్వామ్యాన్ని కూటమి ప్రభుత్వం ఖూనీ చేసిందని, తమ పార్టీ సింబల్ తో గెలిచిన కౌన్సిలర్లను ప్రలోభాలు పెట్టి, భయపెట్టి హిందూపురం చైర్మన్ స్థానాన్ని దక్కించుకుందని వైసీపీ నాయకులు మండిపడ్డారు. సోమవారం హిందూపురం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక అనంతరం పార్టీ కార్యాలయంలో వైసిపి నాయకులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి దీపిక, వైస్ చైర్మన్ జబీవుల్లా, వైసిపి నాయకులు వేణు రెడ్డి మాట్లాడుతూ, హిందూపురం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ప్రజాస్వామ్యాన్ని అప్రతిష్ట పాలు చేసిందన్నారు. కేవలం ఆరు స్థానాల్లో గెలుపొందిన టిడిపి ఏ విధంగా మున్సిపల్ చైర్మన్ పీఠానికి పోటీ చేస్తారన్నారు. సొంతంగా బలం లేకపోయినప్పటికీ వైసీపీతో గెలిచిన కౌన్సిలర్లను డబ్బులతో ప్రలోభాలు పెట్టి చైర్మన్ పీఠాన్ని దక్కించుకున్నారని ఆరోపించారు. ఇప్పటికీ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఓటుకు నోటు కేసులో ముద్దాయి అని ఆరోపించారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ప్రజాస్వామ్య బద్ధంగా జరగలేదని వారి అన్యాయాలు అక్రమాలు ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఇక అధికారులు సైతం అధికార పార్టీకి అండగా ఉండి పని చేశారన్నారు. ఎన్నికల అధికారికి విప్ జారీ చేస్తూ ఇచ్చినప్పటికీ దానిని లెక్క చేయకుండా కేవలం ఐదు నిమిషాల్లో మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియను పూర్తి చేశరన్నారని బలరామిరెడ్డి అన్నారు. త్వరలో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

గడ్డం రాజగోపాల్‌కు పరామర్శ

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

హైదరాబాదులోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్లో వైద్య సేవలు పొందుతున్న గడ్డం రాజగోపాల్‌ను ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ సోమవారం పరా మర్శించారు. బసవతారకం వైద్య శాల ప్రధానమైన డాక్టర్లను కలసి రాజగోపాల్‌కు మెరుగైన వైద్యం అందించాలనికోరారు, ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ తో పాటు ధర్మవరపు రాజా తదితరులు పాల్గొన్నారు.

గడ్డం రాజగోపాల్‌తో మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

ముదిగుబ్బ : హైదరాబాద్ లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్లో వైద్య సేవలు పొందుతున్న ధర్మవరం నియోజకవర్గానికి చెందిన సామాజిక వేత్త గడ్డం రాజగోపాల్‌ను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య తదతరులు ఉన్నారు.

ప్రజా ఫిర్యాదులకు సత్వర పరిష్కారం : ఎస్పీ

ప్రజాశక్తి పుట్టపర్తి రూరల్:

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఎస్పీ రత్న ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ వి రత్న ఆధ్వర్యంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదు దారులతో ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేస్తూ వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి డీఎస్పీ విజయ్ కుమార్ , లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేద్దాం

ప్రజాశక్తి-హిందూపురం

శివరాత్రి మహా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందానికి సూచించారు. సోమవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ మర్యాద పూర్వకంగా నందమూరి బాలకృష్ణను కలిసి జ్ఞాపికను అందించారు. అదే విధంగా దేవాలయ అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ లేపాక్షిలో శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి

ప్రజాశక్తి - ముదిగుబ్బ

మండలకేంద్రంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఐ నాయకులు కోరారు. ఈ మేరకు వారు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో దివాకర్‌కు సోమవారం అందజేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ 8 నెలలుగా గ్రామీణ నీటి సరఫరా విభాగం కార్మికులకు వేతనాలు చెల్లించలేదన్నారు. మోటార్ల రిపేర్లు, పైపులైన్లు మరమ్మతులు తదితర వాటికోసం నిధులు కూడా కేటాయించకపోవడంతో కొన్ని నెలలుగా తాగునీటి సరఫరాలో తరచూ ఆటంకం ఏర్పడుతోందన్నారు. సకాలంలో నీరు అందక ట్యాంకుల ద్వారా నీటిని కొనాల్సిన దుస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాస, వెంగమేష్ చౌదరి, తిప్పయ్య స్థానిక నాయకులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని వినతి

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

తాము నివాసమున్న ఇంటికి రాస్తా చూపాలని ఓ మహిళ కలెక్టర్ టిఎస్ చేతన్‌ను కోరింది. పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఓ మహిళ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించింది. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రం లోని బస్టాండ్ వెనుక భాగంలో 272 సర్వే నెంబరులోనిపంచాయతీ స్థలం లో ఆదిలక్ష్మి అనే మహిళ గత 40 సంవత్సరాలుగా నివాసం ఉంటోంది. అయితే ఆమె ఇంటి పక్కన నిర్మిస్తున్న ఓ భవంతి యజమాని మహిళ ఇంటికి వెళ్లే దారిలో మరుగుదొడ్ల నిర్మాణం కోసం సంపు కట్టడానికి పెద్ద గుంత తీశాడు. దీంతో తన ఇంటికి దారిలేకుండా పోయిందని ఈ సమస్యను పరిష్కరించాలని బాధిత మహిళ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.